ఆల్ ఇండియా ఒలింపియాడ్ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కేఎల్ పురం లో ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇటీవల జరిగిన ఆల్ ఇండియా ఒలింపియాడ్ రాష్ట్రస్థాయి పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ జి. పద్మజా రాజు చేతులు మీదుగా ప్రథమ, ద్వితీయ, నాల్గవ, ఐదవ బహుమతులు కన్సోలేషన్ మరియు 57 బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా స్కూల్ తరఫునుంచి ఇంత మంది విద్యార్థులకు బహుమతులు అందడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థి ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించడం జరిగిందన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

ఆర్థిక లావాదేవీలపై పటిష్ట నిఘా ఉంచాలి

బ్యాంకు డిపోజిట్ల పై దృష్టి సారించాలి

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్థిక లావాదేవీలు, ఖర్చులు, ఇతర వ్యయాలపై పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా అధికారులను రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనా నిగం ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆర్థిక లావాదేవీలు, నగదు బట్వాడా, బహుమతులు, ఇతర వస్తువులు తరలింపు, మద్యం రవాణా తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అధికారులు అందరి పట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్ , ఆనంద్ కుమార్, ఆకాశ దీప్ లతో కలసి ఆమె శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా లో చేపట్టిన ఎన్ ఫోర్సుమేంట్ ప్రణాళికను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. 4 చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటుచేసామని, విస్తృత తనిఖీలు చేపడుతు న్నామని పేర్కొ న్నారు. ఇప్పటి వరకు వస్తు, ధన రూపేణా రూ.4.2 కోట్ల నగదును సీజ్ చేశామని తెలి పారు. ఫిర్యాదుల స్వీకరణ, మీడియా పర్యవేక్షణ, మోడల్ కోడ్ అమలు, సి విజిల్ తదితర సేవల కోసం 24/7 పనిచేసేలా కంట్రోల్ రూమ్ నుంచి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : రాష్ట్ర వ్యయ పరిశీలకులు

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అధికారులంతా తప్పక పాటించాలని సూచించారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సమాచార లోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే రాష్ట్ర, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులతో సంప్రదింపులు చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. పార్టీలు గానీ, అభ్యర్థులు గానీ అనధికారికంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి వీలులేదని, వారు చేసే ఆర్థిక లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు అందరిపట్లా ఒకేలా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేక గ్రీవెన్స్ కమిటీ ద్వారా సాధారణ పౌరుల నుంచి జప్తు చేసిన నగదును ఆధారాలను పరిశీలించి త్వరితగతిన వెనక్కి ఇచ్చేయాలని సూచించారు. ఆయా విభాగాల ఆధ్వర్యంలో జప్తు చేసిన నగదు, వస్తువుల వివరాలను ఈ.ఎస్.ఎం.ఎస్. పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. జప్తు చేసిన వస్తువులు, నగదు పై కూడా దృష్టి ఉంచాలని తెలిపారు. బ్యాంకు లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో పోలీస్, రెవెన్యూ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, డీఆర్ఐ, పోస్టల్, కస్టమ్స్, ఇన్ కం టాక్స్, బ్యాంకు , అటవీ, రైల్వే , ఐ.టి, జి.ఎస్.టి రవాణా తదితర శాఖల అధికారులు ఆయా విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి వివరించారు. సమావేశంలో జాయింట కలెక్టర్ కార్తీక్, జిల్లా ఎస్.పి దీపికా పాటిల్, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, అదనపు ఎస్.పి అస్మ ఫరీన్ , డి.ఆర్.ఓ అనిత, వ్యవ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గా తనను, ఎంపీగా బెల్లానను, వైసీపి ప్రభుత్వానికి మద్దతు పలకండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకి మేలు చేస్తున్న వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు పలకాలని, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ గెలుపు కోసం ఫ్యాను గుర్తుకి రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిఎమ్మెల్యే అభ్యర్థి శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం పురపాలక సంఘం పరిధిలో గల 15వ వార్డులో సార్వత్రిక ఎన్నికల ప్రచారం ఎమ్మెల్యే శంబంగి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తూ ఇంట్లో ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి తనను విజయనగరం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో పేదరికాన్నే కొలమానంగా తీసుకుని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలు పేదరిక నిర్మూలన, పెత్తందారీ వ్యవస్థల మధ్యన జరుగుతున్నాయని, ఎవరి పాలన మేలు చేస్తుందో ప్రజలు గుర్తించాలని అందుకు అనుగుణంగా ఓట్లు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల్ నాయుడు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యూత్ అధ్యక్షులు శంబంగి శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, జే సి ఎస్ కన్వీనర్లు తమ్మి రెడ్డి దామోదర్, రేజేటి విశ్వేశ్వరరావు, న్యాయవాది రూంకానా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చందబాబు నాయుడు గారి పుట్టినరోజు వేడుకలు శనివారం అశోక్ గారి బంగ్లాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, తెలుగుదేశం-జనసేనబీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు కేక్ కట్ చేసారు. అనంతరం పార్టీ కుటుంబ సభ్యులకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా పూసపాటి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు తన సందేశాన్ని ఎప్పుడో ఇచ్చారని, అందరూ నిర్భయణంగా, ప్రలోభాలకు లొంగకుండా, దేశ స్వతంత్రం కోసం, మనందరి ఆత్మగౌరవం కోసం ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఎటువంటి ఆధారాలు చూపకుండా 52 రోజులు జైలులో పెట్టినా భరించి, ఈ నిరంకుశ ప్రభుత్వానికి సిగ్గు వచ్చేలా చేయడం మనందరం చూశామని తెలిపారు. ప్రతిపక్ష నాయుడుకి మంత్రి తో సమానంగా గౌరవించాలని రాజ్యాంగంలో ఉన్నప్పటికీ వీరు ఏమైనా నియమాలు పాటించారా అని ప్రశ్నించారు, న్యాయ పరమైన పద్ధతులు పూర్తిగా నాశనం చేసారని, నాకు కూడా సిడి నోటీసులు ఇచ్చారన్నారు. మా నాయకుడు జన్మదినం రోజున ప్రతి ఏడాదిలాగే పేర్ల వారి వీధిలో గల మూగ చెవిటి పాఠశాలలో ఇద్దరు విద్యార్థులను దత్తత తీసుకొను నిమిత్తం పూసపాటి అశోక్ గజపతిరాజు, సునీల గజపతి రాజు పేరు మీద రూ. 12,000/- లు చెక్కు పాఠశాల యాజమాన్యానికి అందిచడం జరుగుంతుందని తెలిపారు. ఇది ఓటుకు నిమిత్తంలేని చెక్ అని, వారందరూ సారాయి, డబ్బులు పంచు తున్నారని, నేను అభ్యర్థిని కాదు, ఓటు వేయమని అడగడం లేదని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామాల కలకలం

పెద్ద గ్రామాలలో వలంటీర్లు రాజీనామాలకు దూరం

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్ల అంశం రెండు పార్టీలలోనూ ప్రధాన చర్చానీయాంశంగా మారినఈనేపథ్యంలో మండలంలోని వలంటీర్ల రాజీనామాలు కలకలం సృష్టిస్తున్నాయి. వలంటీర్లను రాజీనామా చేసి పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని అధికార వైసీపీ ఆదేశిస్తుండగా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అధినేత తాము అధికారంలోకి వస్తే వలంటీర్లుకు రూ.10వేలు వేతనం చేస్తామని ప్రకటించడం వలంటీర్లను సందేహంలో పడేస్తోంది. దీంతో ఎన్నికలకు ఎక్కడ దూరంగా ఉంటారోనని అధికార వైసీపీలో ఆందోళన మొదలయింది. వాస్తవానికి రాజకీయ నేతలకన్నా వలంటీర్లుకు తమకు కేటాయించిన 50 లేదా అంతకన్నా ఎక్కువ ఇళ్ళ స్థితిగతదులు పూర్తిగా తెలుసూ. ఎవరు ఏపార్టీకి సానుభూతిపరులో కూడా వలంటీర్లు చెప్పగలిగే స్థితిలో ఉన్నారు. దీంతో వీరిని ఎన్నికలలో వినియోగించు కోవాలని అధికార వైసీపీ పక్కాగా ప్రణాళిక సిద్ధం చేసుకుంది. అందులో భాగంగా వలంటీర్లను రాజీనామాలు చేయాలని తిరిగి అధికారంలోకి రాగానే తిరిగి వారిన నియమించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు రాజీనామాలను అధికార పార్టీ నేతలు కోరుతున్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో వలంటీర్లు వైసీపీ నేతలను నమ్మి రాజీనామాలు చేసారు. ప్రస్తుతం అదే విదానం జామిమండలంలో తాజాగా అమలు జరుగుతోంది. వలంటీర్లను రాజీనామాలు చేయాలని అధికార పార్టీ పెద్దలు వత్తిడి చేయడంతో తప్పని పరిస్థితిల్లో పలు గ్రామాలలో రాజీనామాలు చేస్తున్నారు. గురువారం ఉదయం మండలంలోని పావాడ గ్రామానికి చెందిన ఇద్దరు వలంటీర్లు రాజీనామాలు చేసారు. అదేరోజున సాయంత్రం జెడివలస గ్రామానికి చెందిన 8మంది వలంటీర్లు తమ రాజీనామాలను తనకు అందజేసినట్లుగా పంచాయితీ కార్యదర్శి శివకుమారి తెలిపారు. అదే రీతిలో లక్ష్మీపురంలో మొత్తం 7గురు వలంటీర్లు ఉండగా వారిలో 6గురు వలంటీర్లు తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి కార్యాలయానికి అందజేసారు. అయితే కార్యదర్శి మాత్రం వాటిని పరిశీలన చేస్తున్నానని తెలిపారు. మండలంలోని చిన్న పంచాయతీలలో కేవలం పదిమంది లోపే వలంటీర్లు పనిచేస్తున్నారు. మేజర్ పంచాయతీ జామిలో 55మంది, అలమండ, భీమసింగి వంటి గ్రామాలలో భారీ సంఖ్యలో పనిచేస్తున్నారు. వీరు మాత్రం రాజీనామాలు చేయకపోవడంపై చిన్న గ్రామాలలో పనిచేసే వలంటీర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై ఎంపిడివో తిరుమలరావు వద్ద రాజీనామాలపై ప్రస్తావించగా తనకు పావాడనుంచి రెండు, జెడి వలసనుంచి అయిదు రాజీనామాలు వచ్చాయని వాటిని ఆమోదించడం జరిగిందని తెలిపారు.

జిల్లా వ్యయ పరిశీలకుల సెల్ నంబర్లు ఇవే

కంట్రోల్ రూమ్ నంబర్లు 08922-797120,797124

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో వ్యయ పరిశీలకులు సెల్ నంబర్లను జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలోని అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన ఫిర్యాదులను ఈ నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవచ్చు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి అంశాల పై కంట్రోల్ రూం నంబర్లు 08922-797120, 08922-797124కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. అవసరమైన సమాచారాన్ని పొందవచ్చు. వ్యయ పరిశీలకుల సెల్ నంబర్లు: ప్రభాకర్ ప్రకాష్ రంజన్ (విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం) సెల్ : 9030311714 ఆనంద్‌కుమార్ (రాజాం, బొబ్బిలి, చీపురుపల్లి, గజపతినగరం) సెల్ : 9959211714,ఆకాష్ దీప్ (నెల్లిమర్ల, విజయనగరం, శృంగవరపు కోట) సెల్ : 9963411714.

22న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన నామినేషన్ కార్యక్రమంను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : మే 13న జరుగు సార్వత్రిక ఎన్నికలకు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బేబినాయన ఎన్నికల నామినేషన్ వేయడానికి ఈనెల 22న సోమ వారం ఉదయం 10:30 గంటలకు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీనాయన) పట్టణం గ్రోత్ సెంటర్ ఏపీఐఐసీ కార్యాలయం వద్ద రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ సాయి శ్రీ వద్ద ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ దాఖలు దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం రాజా ప్యాలెస్ లో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన మాట్లాడుతూఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజల ఇబ్బందులు పడకుండా సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల నుండి రాజా ప్యాలస్ నుండి పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో గల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వదించాలని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు, బిజెపి నాయకులు మరిచర్ల రామారావు నాయుడు, జనసేన పార్టీ నాయకులు గిరడ అప్పలస్వామి, బాబు పాలూరి, టిడిపి నాయకులు అల్లాడ భాస్కరరావు పాల్గొన్నారు.

నిరాడంబరంగా విజయనగరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కోలగట్ల నామినేషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా కోలగట్ల వీరభద్ర స్వామి శనివారం నామినేషన్ వేశారు. నిరాడంబరంగా వైసీపీ నాయకులతో కలిసి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కె.కార్తీక్ నకు అందజేశారు. అంతకుముందు నగరంలోని వివిధ ఆలయాలను దర్శించారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మ వారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆనవాయితీ ప్రకారం పెద్ద చెరువు సమీపంలో ఉన్న కోట సత్తెమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారి ఆశీస్సులను పొందారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, మేయర్ విజయలక్ష్మి, కోలగట్ల సతీమణి వెంకటరమణి, డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్ తదితరులు తో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. ఐదేళ్ల కాలంలో నగర ప్రజల దాహార్తిని తీర్చామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గ హంగులు తీర్చిదిద్దామన్నారు. ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, రోడ్ల విస్తరణ, మారుమూల ప్రాంతాలలో సైతం ప్రజల కనీస అవసరాలు తీర్చడం వంటి కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచే విధంగా సంక్షేమ కార్యక్రమాలు జరిగాయన్నారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దాదాపు 70 శాతం అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరోసారి శాసనసభ్యునిగా గెలిపించినట్లయితే మిగిలిపోయిన అన్ని పనులను పరిష్కరించి సమస్యలులేని నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నా మన్నారు. కానీ దురదృష్టవశాత్తు ప్రతిపక్ష పార్టీలు చేసేది లేక, చేయబోయేది వివరించక తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలలో పార్లమెంటు సభ్యులుగా బెల్లాన చంద్రశేఖర్‌ను, శాసనసభ్యులుగా తనను గెలిపించాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. అవినీతి రహితంగా ప్రతి పథకాన్ని నేరుగా అందించే విధానం దేశంలోనే చరిత్రగా నిలిచిపోతుందన్నారు. నగర అభివృద్ధి గురించి చెప్పేదానికన్నా స్థానికంగా చూస్తున్న ప్రజలే హర్షిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచిన కోలగట్ల వీరభద్ర స్వామి అభినందనీయులని అన్నారు. అందువల్లనే కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలు 48 స్థానాలలో వైసీపీ అభ్యర్థులనే గెలిపించారని గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న కోలగట్లను మరోసారి గెలిపించాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం తమ ప్రభుత్వ విధానం అని అన్నారు. ఆ రకంగానే ఐదేళ్లపాటు కొనసాగిన పాలనకు ప్రజలు ఆశీర్వాదం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్,వైసీపీ నగర అధ్యక్షుడు ఆసపు వేణు, మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, జడ్పిటిసి కెల్లా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేనా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంపీగా మరోసారి గెలిపించండి

చీపురుపల్లికి వన్నె తీసుకొస్తా. : బెల్లాన చంద్రశేఖర్

విశాలాంధ్ర-చీపురుపల్లి: విజయ నగరం పార్లమెంటు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనను అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బెల్లాన్ చంద్రశేఖర్ కోరారు ఆయన చీపురుపల్లిలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు తొలిత చీపురుపల్లి కస్బా వీధిలో గల ఆర్యవైశ్య సంఘ సభ్యులను ఇంటింటికీ వెళ్లి తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎంపీగా తనకు ఒక ఓటు ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణ కు మరొక ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు అలాగే ఈనెల 22న తన నామినేషన్ కార్యక్రమానికి అభిమా నులంతా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. విజయనగరం పార్లమెంటు నుంచి తనను రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన మరోసారి ఇంటింటికి వెళ్లి అభ్యర్థించారు. తనను మరోసారి పార్లమెంటుకు పంపిస్తే ఈ ప్రాంతానికి వన్నె తెస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్‌విజి శ్రీనివాసరావు. తంగుడ రామకృష్ణ. సన్యాసిరావు. సోమిశెట్టి శ్రీనివాసరావు ఇప్పిలి గోవిందరావు కింతల మధు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే అగ్ని ప్రమాదాలు దూరం

ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

వర్క్‌షాపులో అగ్నిమాపక అధికారి షేక్ మదీనా



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఒక్కోసారి చిన్నపాటి నిర్లక్ష్యంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని..కొన్ని సందర్భాల్లో ఆస్తితో పాటు ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదని ఎస్.కోట అగ్నిమాపక అధికారి షేక్ మదీనా అన్నారు. ఎస్.కోట అగ్నిమాపక కేంద్రం ఆవరణలో అగ్నిప్రమాదాలు-నివారణ పద్ధతులపై శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనా మాట్లాడుతూ ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యాపార, వాణిజ్య ప్రదేశాల్లో, పరిశ్రమల్లో, గోదాముల్లో, ఇండ్లలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు దరిచేరవన్నారు. ప్రధానంగా గడ్డివాముల దగ్గర అగ్నిప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే గడ్డివాముకు గడ్డివాముకు మధ్య దూరం ఉండేలా చూడాలని, విద్యుత్ వైర్ల కింద, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా ఉంచాలన్నారు. లేదంటే తీగలు తగిలి, లేదా ట్రాన్స్ ఫార్మర్లో చిన్న లోపాలు తలెత్తిన సమయంలో మంటలు చెలరేగే అవకాశం ఉందని..అందుకే వీటికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఇక పొలాల్లో పంటలు చేతికొచ్చిన తర్వాత మిగిలిన చెత్తకు రైతులు మంటలు పెట్టడం సర్వసాధారణం. కానీ మంటలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండడంతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు. అలాగే మహిళలు ఇళ్లలో వంటలు ముగిసిన అనంతరం రాత్రి వేళల్లో గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ వద్ద స్విచ్చాఫ్ చేసుకోవాలి. వంట గదుల్లో వాడుతున్న గ్యాస్ సిలిండర్ ఉండగా మరొక నిండు సిలిండర్ ఉంచవద్దు అని అగ్నిమాపక అధికారి షేక్ మదీనా పలు జాగ్రత్త చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లుడ్ని హతమార్చిన భార్య, అత్తమామలు

- కుటుంబ కలహాలు, మనస్పర్థలతో ఘటన

- కేసు నమోదు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-గరివిడి: కాళ్లు కడిగి కన్యాదానం చేసిన అత్తమామలే తమ కుమార్తెతో పాటు అల్లుడును హతమార్చిన సంఘటన మండ లం లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఎల్. దామోదర్ రావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో వెదుళ్ళవలస గ్రామంలో యాత వీధికి చెందిన కొలుసు అప్పన్న(25) తండ్రి పండోడు. అప్పన్న భార్య కొలుసు దేవి మధ్య గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో పాటు తీవ్ర మనస్పర్థలు, గొడవలు కొనసాగుతున్నాయి. దీంతో కొలుసు అప్పన్నను ఎలా అయినా హతమార్చాలి అనే దురుద్దేశంతో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో భార్య దేవి తన తల్లిదండ్రులు అయిన ముంత సన్యాసిరావు, ముంత ఎల్లమ్మ లతో కలిసి కొలుసు అప్పన్నను రాయితో తల మీద మోది, చున్నీతో మెడను బిగబెట్టి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చారు. ఈ విషయమై సమాచారం అందుకున్న చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ షణ్ముఖరావు, గరివిడి ఎస్సై దామోదరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ కష్టాలు తీరేనా?

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో విజయరంపరం ఏబూరుపేట గ్రామంలో గత పది రోజుల నుండి ఉదయం రాత్రి తేడా లేకుండా విద్యుత్ అంతరాయం జరుగుచున్నది. స్థానిక సర్పంచ్‌గా విద్యుత్ అధికారులకు ఇంతకుముందు చాలాసార్లు చెప్పడం జరిగినది అయినా ఇక్కడి ఈ సమస్యను ఇప్పటికీ పరిష్కరించకపోగా తప్పుడు మాటలతో జవాబు పొందుతున్నాం. దీనిపై అధికారులు స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నామని బూరిపేట సర్పంచ్ మధుసూదన రావు విలేకర్ లతో తెలిపారు. ఈ విషయం పై మండల ఎలక్ట్రికల్ ఏఈ ని వివరాలు కోరగా ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -దత్తిరాజేరు: దత్తిరాజేరు మండల కేంద్రం లో జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయు డు జన్మదిన వేడుకలు శనివారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం అయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి ఈశ్వరరావు, ఎంపీటీసీ వంగపండు కృష్ణమూర్తి, బోడసింగి సత్తిబాబు, బంగారు నాయుడు, బండి కృష్ణ,టిడిపి మహిళా అధ్యక్షురాలు గేదెల మంగమ్మ,గుషిడి వేణు, గౌరి నాయుడు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడోరోజు 14 నామినేషన్లు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా అంతటా మూడో రోజు శనివారం నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 14 నామినేషన్లు దాఖలు అయ్యాయి. విజయనగరం ఎంపి స్థానానికి ఒక్క నామినేషన్ కూడా రాలేదు. అసెంబ్లీ స్థానాలకు సంబంధించి విజయనగరంలో వైసిపి అభ్యర్థిగా కోలగట్ల వీరభద్రస్వామి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కోలగట్ల వెంకటరమణి వైసిపి తరపున మూడు సెట్లను, మల్లాప్రగడ బుచ్చి గురునాధశర్మ యుగతులసి పార్టీ తరపున ఒక సెట్ దాఖలు చేశారు. చీపురుపల్లి నియోజకవర్గంలో వైసిపి తరపున బొత్స సందీప్ రెండు సెట్లను, బొత్స సత్యనారాయణ ఒక సెట్‌ను దాఖలు చేశారు. నెల్లిమర్లలో స్వతంత్ర అభ్యర్థిగా కోల వర్షిణి నామినేషన్ వేశారు. బొబ్బిలిలో ముగడ వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ తరపున, స్వతంత్ర అభ్యర్థిగా కూడా ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ఘనంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర. రాజాం: అగ్నిమాపక వారోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిసాయి. గతవారం రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో, సంస్థల వద్ద అగ్నిమాపక అధికారి జనార్ధనరావు ఆధ్వర్యంలో సిబ్బంది తో అవగాహన సదస్సులు, డెమో లు ప్రదర్శన ఇచ్చి ప్రజల్లో ప్రమాదాల నివారణ. జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ముగింపు కార్యక్రమంలో ఫైర్ అధికారి టిఎస్-ఎస్ జనార్ధనరావు మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగిన తరువాత ఇబ్బంది పడేకన్నా. ప్రమాదం జరగకుండా ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం ఉత్తమమైన మార్గమని అన్నారు. వారోత్సవాలు విజయవంతంగా జరిగాయంటూ, ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాజాం హెచ్ పి గ్యాస్ అధినేత ఎ. శ్రీనివాసరావు, విశ్రాంత అధికారి ఎం. కృష్ణమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలో గల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా జరిగింది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమనాజీ, పట్టణ పార్టీ నాయకులు, తెలుగు మహిళా విభాగం, తెలుగు యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెంచూరియన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సెంచూరియన్ విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతలో భాగంగా శనివారం విజయనగరం తోటపాలెంలోని కళాం జూనియర్ కళాశాల విద్యార్థులు 51 మందికి పరీక్షలు నిర్వహించగా 12 మందికి దృష్టిలోపం ఉన్నట్టు అధ్యాపకులు బెనర్జీ, ఈశ్వర్ తెలిపారు. రేడియాలజీ విభాగాధిపతి నూకరాజు, అనస్తీషియా విభాగాధిపతి కళ్యాణ్, ఆప్టొమెట్రీ విభాగాధిపతి శ్రావణి, నారాయణ తదితరులతోపాటు కళాశాల డైరెక్టర్ ఎ.వి.ఎస్. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముచ్చర్ల లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -గజపతినగరం: భగభగమం టున్న మండుతున్న ఎండల దృశ్య గ్రామ ప్రజల ఉపశమనం కోసం దాహార్తి తీర్చేందుకుగాను శనివారం మండలం లోని ముచ్చర్ల గ్రామంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కరుమజ్జి కృష్ణ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ చేరండి

- ఇంటింటి ప్రచారంలో అధ్యాపకులు పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పదో తరగతి పూర్తి చేసుకున్న బాలికలు ధర్మవరం హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంటర్ లో చేరాలని బాలికలను ధర్మవరం హైస్కూల్ ప్లస్ అధ్యాపకులు కోరుతున్నారు. ఇందు లో భాగంగా ధర్మవరం హైస్కూల్ ప్లస్ హెచ్ఎం బి. ఉమామహేశ్వరరావు, అధ్యాపకులు పొట్నూరు శివాజీ, రహీం షేక్ లాల్, అరసాడ సురేంద్రనాథ్, తమ్మినాన రాజేష్, చింతాడ కృష్ణంరాజు జయలక్ష్మి, ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పొట్నూరు శ్రీరాములు శనివారం నాడు ధర్మవరం గ్రామంలో ఇటీవల పద తరగతి పరీక్షలు రాసిన హైస్కూల్ బాలికల ఇళ్లను సందర్శించారు. ధర్మవరం హైస్కూల్ ప్లస్ లో అందిస్తున్న ఉచిత విద్య, సదుపాయాలు, వసతుల గురించి అమ్మాయిల తల్లిదండ్రులకు వివరించారు. పదవ తరగతి పాసైన అమ్మాయిలందరూ ధర్మవరం హైస్కూల్ ప్లస్ లో చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు అధ్యాపకులు వివరించారు.

జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే వైసీపీ విజయానికి సోపానాలు

డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు

విశాలాంధ్ర-వేపాడ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు అందించిన సంక్షేమ పథకాలే వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాయని విజయనగరం సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు అన్నారు. డిసిసిబి చైర్మన్ సారథ్యంలో మండల కేంద్రం వేపాడలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జడ్పిటిసి శానాపతి అప్పారావు,ఆధ్వర్యంలో వైసిపి నాయకులు శనివారం ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎస్.కోట నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావును,విశాఖ పార్లమెంట్ వైసీపీ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ లక్ష్మిని సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఇద్దరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగ్గిబాబు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను,ప్రధాన కార్యదర్శి గంగు నాయుడు, సోంపురం, ముకుందపురం సర్పంచులు మురిపిండి గంగరాజు, కనకరాజు, అరిగి

పాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ,వైసిపి నాయకులు నిరుజోగి శ్రీను,ఆదపురెడ్డి ముత్యాల నాయుడు,గుమ్మడి రాము,తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ..

పకడ్బందీగా పాలిసెట్

జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల 27న జరిగే పాలిసెట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌డి అనిత ఆదేశించారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష-2024 నిర్వహణపై తన ఛాంబర్‌లో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, ఈ నెల 27న నిర్వహించే ఈ పరీక్షకు సుమారు 8864 మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. విజయనగరంలో 11, గజపతినగరంలో 6, బొబ్బిలిలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విజయనగరం సెంటర్లలో 4509 మంది, గజపతినగరంలో 2009 మంది, బొబ్బిలిలో 2346 విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుందని, విద్యార్థులను గంట ముందు లోపలికి అనుమతిస్తామని తెలిపారు. ఎట్టిపరిస్థితిలోనూ 11 తరువాత ఒక్క నిమిషం దాటినా లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఎటువంటి లోపాలు లేకుండా పరీక్షకు ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు త్రాగునీరు, ప్రాథమిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పాలిసెట్‌కు సంబంధించిన ఇతర వివరాలకు సెల్ నెంబరు 7989781520 నెంబరుకు సంప్రదించాలని డిఆర్ఓ సూచించారు. ఈ సమావేశంలో పాలిసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ ఆషారాణి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, విద్య, విద్యుత్, వైద్యారోగ్య, పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యం

చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలలో చీపురుపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను చీపురుపల్లి నియోజకవర్గంలో ఆ పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో గల గరివిడి గుర్ల మెరకముడిదాం చీపురుపల్లి మండలాల నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కమిటీ కళా వెంకట్రావు కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిమిడి కళా వెంకట్రావు మాట్లాడుతూ 75 ఏళ్ల జీవితంలో 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషిచేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయన ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కె త్రిమూర్తులు రాజు. చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు తాడే సన్యాసినాయుడు వెన్నె సన్యాసినాయుడు పైలా బలరాం ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు. బలగం వెంకట్రావు. ఎజ్జిపరపు సత్యం సారిపాక సురేష్ రెడ్డి గోవింద నాయుడు గవిడి నాగరాజు రౌతు నారాయణరావు కరణం మురళీమోహన్రావు రమణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-జామి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల టీడీపీ నేతలు, కార్యకర్తలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. జామిలోని వర్రిరమణకు చెందిన కళ్యాణమండపంలో భారీ కేక్ కట్‌చేసి తెలుగుతమ్ముళ్ళు తమ ఆనందాన్ని తెలియజేసారు. మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్ కేక్‌ను కట్ చేసారు. కార్యక్రమంలో జగపతినగరం పరిధిలోని మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడుతోపాటు మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు, ప్రధాన కార్యదర్శి వర్రిరమణ సీనియర్ నేతలు రెడ్డి పైడిబాబు, మాకిరెడ్డి శ్రీలక్ష్మి, కొత్తలి సూర్యారావు, గనివాడ ఎర్నాయుడు, ముకుంద శ్రీను, రాయవరపు శ్రీను, రాయవరపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి బొత్స ఆస్తులు 10 కోట్ల 58 లక్షల 60 వేల 513 రూపాయలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: విద్యాశాఖ మంత్రి చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ కు 10 కోట్ల 58 లక్షల 60, వేల 513 రూపాయలు ఆస్తులు ఉన్నట్లు తన నామినేషన్ పత్రం తో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ నందు పేర్కొన్నారు. బొత్స తన సతీమణి ఝాన్సీ లక్ష్మీ పేరున తొమ్మిది కోట్ల 26 లక్షల 75 వేల 148 రూపాయలు ఆస్తులు ఉన్నట్లు తన అఫిడవిట్ నందు పేర్కొన్నారు. తన కుమారుడు బొత్స సందీప్ పేరు మీదుగా రూ. ఒక కోటి 43 లక్షల 17 వేల 872లు ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. మంత్రి బొత్స పేరున మూడు కోట్ల 78 లక్షల 39వేల 513 రూపాయల విలువ గల చరాస్తులు, 6 కోట్ల 75 లక్షల 46వేల రూపాయల విలువగల స్థిరాస్తులు, నాలుగు లక్షల 75 వేల రూపాయలు చేతిలో నగదు ఉన్నట్లు తన ఎన్నికల అఫిడవిట్ నందు పేర్కొన్నారు. అలాగే తన సతీమణి బొత్స ఝాన్సీలక్ష్మి పేరున నాలుగు కోట్ల 75 లక్షల 35 వేల 148 రూపాయల చరాస్తులు, నాలుగు కోట్ల 46 లక్షల 90 వేల విలువగల స్థిరాస్తులు, నాలుగు లక్షల 50 వేల చేతినగదు ఉన్నట్లు ఆయన తన ఎన్నికల అఫిడ్ ఫిట్ నందు పేర్కొన్నారు. అలాగే హాఫ్ కర్త కో-పార్టనర్ పేరున 35 లక్షల నాలుగువేల 722లు విలువ గల చరాస్తులు, కోటి 8 లక్షల 13, వేల 150 రూపాయల విలువగల స్థిరాస్తులు ఉన్నట్లు ఆయన తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

పాత బగ్గామ్ లో బోరు ప్రారంభం

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని పాత బగ్గం గ్రామంలో మాజీ సర్పంచ్ లెంక చిన్ననాయుడు ఆధ్వర్యంలో వేసవికాలం దృశ్య గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కొనిస ఏరు దగ్గర మరో బోరు నీ తీయడం జరిగింది అని తెలిపారు దీనికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కొండపల్లి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు శనివారం గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తొలుత కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని అనంతరం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్ గోపాలరాజు గోవిందరావు లెంక చిన్ననాయుడు కరు మజ్జి కృష్ణ పిన్నింటి లక్ష్మనాయుడు బిజెపి నాయకులు ఆరిశెట్టి ఏడుకొండలు సరిది దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అలమండలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు



విశాలాంధ్ర-జామి: మండలంలోని అలమండ గ్రామంలో పలువురు వైసిపి సీనియర్ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎల్ కోటలోని టిడిపి అభ్యర్థి కోళ్ల లలిత కుమారి స్వగృహంలో ఆమె ఆధ్వర్యంలో శనివారం టిడిపి కండువాలను కప్పుకున్నారు. టిడిపిలో చేరిన వారిలో అలమండ మాజీ సర్పంచ్ కాకర్లపూడి శివ జగన్నాథరాజు, లగుడు రామకృష్ణ, షేక్ షాజహాన్, గనివాడ అచ్యుతరావు, కింతాడ శ్రీను, పీత రమణ తో పాటు దాదాపు 40 కుటుంబాలు టిడిపిలో చేరినట్లుగా తెలిపారు. తెలుగుదేశం పార్టీకి, తనకు మద్దతుగా నిలిచిన అందరికీ తగిన ప్రాధాన్యత కల్పిస్తానని కోళ్ల లలిత కుమారి హామీ ఇచ్చారు.

విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు

విస్తృతస్థాయి సమావేశంలో అదితి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: విజయనగరం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శనివారం అశోక్ బంగ్లాలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. సమావేశంలో అదితి గజపతి రాజు మాట్లాడుతూ నారా చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ముందు ఆయనకు నియోజకవర్గ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం మనందరం ఎంతో గర్వపడుతున్నామని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశం ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసుకున్నారని, మనందరం ఎన్నికల సంఘం నిబంధలను కచ్చితంగా పాటించాలని, మన అందరి ఆదర్శ నాయకులు పూసపాటి అశోక్ గజపతి రాజు లానే నిబంధనలు పాటించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరును కలిసి, వారిలో చైతన్యం తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంత అవసరమో తెలియ జేయాలన్నారు. అందుకోసం రేపు (21వ తేదీన) అన్ని వార్డులలో కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జ్ లు, కుటుంబ సాధికార సారథులు (కెఎస్ఎస్) ప్రచారం కొరకు వేసిన 4 సభ్యులు) అందరు కలిసి చర్చించుకోవాలని, అదే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా పార్టీ తరపున సమన్వయము కోసం పార్టీ నాయకులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందని, లాయర్ లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సమస్యలు ఏమైనా ఎదురైనపుడు వీరి సలహాలు తీసుకోవాలని అన్నారు. అంద రూ ఉత్సాహంగా పనిచే స్తున్నారని, అదేవిధంగా వార్డు/గ్రామా లలో జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేయాలని కోరారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్వహించు "ప్రజాగళం" సభ 24వ తేదీన సాయంత్రం 4 గంటలకు విజయనగరం బాలాజీ కూడలిలో నిర్వహించడం జరుగుంతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా శ్రేణులు అందరూ కృషి చేయాలని కోరారు. ప్రస్తుత వైకాపా పాలనలో ఎక్కువ నష్టపోయింది యువత, అటువంటి యువత ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ముఖ్యంగా 24వ తేదీన ఉదయం ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ కార్యక్రమం ఉంటుందని, ఆ కార్యక్రమాన్ని నిరాడంబరంగా నిర్వహించడం జరుగుతుంది అని శ్రేణులకు తెలియజేసారు. పార్టీ శ్రేణులు అందరు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని, మనందరం విజయం సాధించేవరకు ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లో గల రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, పట్టణ/మండల స్థాయి కమిటీల సభ్యులు, వార్డు/గ్రామ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, కార్పొరేటర్ అభర్థులు, ఎంపిటిసి, సర్పంచ్ అభ్యర్థులు మరియు ముఖ్య నాయకులు హాజరైనారు.

నటీనటుల ఎంపికకు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నేడు ఆడిషన్స్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఉత్తరాంధ్ర ప్రాంతీయ చిత్రానికి సంబంధించి విజయనగరం పట్టణంలోని కణపాక యూత్ హాస్టల్లో రెండు రోజులపాటు నటీనటుల ఎంపికకు సంబంధించి ఆడిషన్స్ నిర్వహిస్తున్నామని, ఉత్సాహ వంతులైన యువత, నటీనటులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రముఖ జానపద గాయకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతినిధి జానకిరామ్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన స్థానిక కణపాక యూత్ హాస్టల్ లో విలేకరులతో మాట్లాడుతూ ఈ చిత్రం ఉత్తరాంధ్ర జానపద కళాకారిణి జీవితం లో యదార్థ సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందిస్తున్న చిత్రమని తెలిపారు. ఉత్తరాంధ్ర మాండలికం (యాస) తెలిసిన నటీనటులతో పాటు కిన్నెర, జముకుల కథ, తప్పటగుళ్ళు, వీధి నాటక కళాకారులు కూడా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది ఒక సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. 21 ఆదివారం కూడా కణపాక లోనే యూత్ హాస్టల్ లో ఈ ఆడిషన్స్ జరుగుతాయని తెలిపారు. 22, 23 తేదీల్లో విశాఖ సిటీ బీచ్ రోడ్డు లో వైఎంఏ ఆపోజిట్ లో ఉన్న యూత్ హాస్టల్ వై.ఎస్.సి. ఏ కిర్లంపూడి లేఅవుట్ వద్ద జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతినిధి వికాస్, జానపద గాయకులు జానకిరామ్, నంది అవార్డు గ్రహీత డి తిరుపతి నాయుడు మాస్టారు, గద్దవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేవి దండుమారమ్మ తల్లి అన్న సమారాధన లో సిరి సహస్ర (సిరమ్మ)

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం లో దేవి దండుమారమ్మను సిరి సహస్ర (సిరమ్మ) శనివారం దర్శించుకున్నారు. అనంతరం దండుమారమ్మ తల్లి అన్న సమారధానలో పాల్గొని భక్తులకు తానుస్వయంగా అన్న వితరణ చేసారు . ముందుగా ఆలయ అర్చకులు సిరి సహస్రకు స్వాగతం పలికి , వారికి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో సోల్జర్స్ సభ్యులు జగదీష్, శివ, అభిరామ్, హేమంత్, దక్షిణామూర్తి, భాస్కర్ , శివరామ క్రిష్ణ , రామకృష్ణ , చిన్న , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేసిన బొత్స సందీప్

విశాలాంధ్ర-చీపురుపల్లి: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం లోని నామినేషన్ కేంద్రంలో మూడవ రోజు శనివారం నియోజకవర్గంలోని మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు బొత్స సందీప్, మంత్రి బొత్స కు డమ్మీ నామినేషన్ గా బొత్స సత్యనారాయణ కుమారుడు బొత్స సందీప్ చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వారు రిటర్నింగ్ ఆఫీసర్ డి శాంతికి అందజేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ డి శాంతి మాట్లాడుతూ ఈ నామినేషన్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సెలవు రోజులలో నామినేషన్ స్వీకరించ బడదని తెలిపారు. నామినేషన్లు వేసేవారు నాలుగు సెట్లు వేయవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల అభ్యర్థులకు హెల్ప్ అండ్ డేస్క్ అనే సహాయక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 26న నామినేషన్ పరిశీలన, 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు. కావున నామినేషన్ వేసే అభ్యర్థులు పై విషయాలను గమనించి ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు.

పెరుమాలి లో బోరుకు మరమ్మతులు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం పెరుమాలి గ్రామంలో శనివారం మంచి నీటి సమస్య పై పెరుమాలి సక్రెటరీ బోర్ మరమ్మాతుల క్రాస్ ప్రోగ్రాం ద్వారా అన్ని బోర్ లకు మరమ్మతుల చేసి పోయిన బోల్ట్ లు, పైపులు బాగుచేయడం జరిగింది అని, రక్షిత మంచి నీటి కుళాయిల ద్వారా ప్రభుత్వం ఇంటింటి కులాయిలకు చర్యలు చేపట్టింది. తోటపల్లి కేనాల్ పెద్ద పైపులా ద్వారా పెరుమాలి గ్రామానికి లింక్ కలిపే వరకు పూర్తి స్థాయి మంచినీటి సమస్య తీర్చలేమని, ఈ సమస్య పై అధికారులకు కూడా తెలియజేశారు. కిందిస్థాయి అధికారులు గా మా భాద్యతలు మేము నిర్వహిస్తున్నాం అని పెరుమాలి సెక్రెటర్ తెలిపారు. ..

వైసీపీని వీడి 20 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం మెట్టవలస గ్రామనకు చెందిన ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు 20 కుటుంబాలు మెట్టవలస గ్రామ సర్పంచ్ పువ్వల మాధవరావు, మాజీ సర్పంచ్ కెల్ల.సత్యనా రాయణ (తౌడు), పువ్వల.వెంకటరమణ (శాస్త్రి) ,వార్డు మెంబర్లు కోట తిరపతి, పువ్వల సత్యారావులు ప్రోద్బలంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి శనివారం బొబ్బిలి కోటలోకి వచ్చి నియోజకవర్గ ఇన్చార్జ్ , బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన , మాజీ ఎమ్మెల్యే తెంటు.లక్షుంనాయుడు ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి బేబీ నాయన తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో కోట.రామకృష్ణ, కర్రి రాము, కర్రి.శంకరరావు, కోట తిరుపతి, కర్రి సూర్యారావు, కర్రి రాముడు, కర్రిశ్రీను, కోట సింహాచలం, కోట సోములు మామిడి సత్తియ్య, కెల్ల వెంకటరమణ తదితరులు ఉన్నారు.

టీడీపీ లో చేరికలు



విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : విజయనగరం పట్టణం 9 డివిజన్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కోరాడ రఘు, కోరాడ సతీష్, కంటుభుక్త కృష్ణవంశీ, ఇప్పిలి రోహిత్ గారితో పాటు 20 మంది యువకులు శనివారం అశోక్ బంగ్లాలో తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువాతో ఆహ్వానించారు.

శిరీషాకు మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వెంకన్నను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-పలాస : పలాస టీడీపీ కార్యాలయంలో పలాస నియోజకవర్గం ఆ పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరిని ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి గౌతు శిరీషా గెలుపునకు తామంతా కృషి చేస్తామని తెలిపారు. వెంకన్నను కలిసిన వారిలో లోపించి తేజేశ్వరరావు, దాసరి తిరుమలరావు, శ్రీనివాస్, హిమశేఖర్, రవి మాదిగ, మీల జోగారావు, బోనెల బైరాగి, రాజారావు, తివడాన శంకర్‌లు ఉన్నారు.

ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేల ఆర్థిక సహాయం

అభివృద్ధితోపాటు సంక్షేమానికి బాటలు వేద్దాం

సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర -మెంటాడ :2024 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలపై మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు జి.టి.పేట గ్రామంలో ఎస్సీ ఎస్టీ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుకు ప్రతి ఏటా 20 వేల రూపాయలతో పాటు ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ప్రతి మహిళకు నెలకు 1500 %ఎ%లేదా మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 రూపాయలు అందించడమే గాక రాష్ట్రంలోని మహిళలందరికీ ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ చేపడుతుందన్నారు. 2024లో తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని సాలూరు నియోజకవర్గంలో అభివృద్ధికి స్వాగతం పలుకుదాం అన్నారు . సాలూరు నియోజకవర్గంలో ఏర్పడబోయే తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి లేని రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసి అభివృద్ధి పరిచే సత్తా ఉన్న నాయకుడు మన చంద్రబాబు నాయుడని ముఖ్యమంత్రిని చేసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. 2024 ఎలక్షన్లో రెండు ఓట్లు ఉమ్మడి అభ్యర్థి కివేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొక్కాకు పైడిరాజు వైస్ సర్పంచ్ ఎలమంచిలి శ్రీను మాజీ వైస్ సర్పంచ్ చొక్కాకు సన్యాసి నాయుడు పాశల జగన్నాథం కొరిపిల్లి అప్పలరాజు రెడ్డి దేముడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగ మాధవి తరపున ప్రముఖ నటుడు హైపర్ ఆది ప్రచారం

విశాలాంధ్ర -భోగాపురం కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి కూటమిగా ఏర్పడ్డారంటే పవన్ కళ్యాణ్ నిజాయితీ ఏ పార్టీతో గుర్తుతెరగాలని నటుడు హైపర్ ఆది అన్నారు.. నెల్లిమర్ల నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగ మాధవి తరపున ప్రముఖ నటుడు హైపర్ ఆది ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని రావాడ గ్రామంలో శనివారం సాయంత్రం ప్రచారం చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇంటిలోనే మంచి జరగక ఇద్దరు చెల్లమ్మలు న్యాయం కావాలని తిరుగుతున్నారని వారికీ న్యాయం చేయనివాడు రాష్ట్రానికి ఏమి చేస్తాడని ఎద్దేవా చేసారు అలాగే పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి డబ్బుకి ప్యాకేజీకి అమ్ముడుపోతున్నాడని ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్నారని, ఆయనకే డబ్బు కావాలి అనుకుంటే పవన్ కళ్యాణ్ చక్కగా సినిమాలే చేసుకోవచ్చని రాజకీయాల్లోకి రావలసిన పనేలేదన్నారు. బటన్ నొక్కితే ఆడవాళ్ళది అకౌంట్లో పదివేలు పడుతున్నాయని జగన్మోహన్ రెడ్డి చెప్తున్నాడు, కానీ ప్రతిరోజు సాయంత్రం మగాళ్ల విప్పే బుడ్డీలకు ముప్పయివేలు దోచుకుంటున్నారని విమర్శించారు. కల్తీ మద్యం వల్ల ప్రజలు ఆర్థిక ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా చిదిగిపోయి కుటుంబాల దిక్కు లేక రోడ్డున పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. పవన్ కళ్యాణ్ కు లెక్క కట్టి డబ్బు ఇచ్చే వాడు పుట్టలేదని, అతను డబ్బుకి అమ్ముడుపోతున్నాడు అనడం హాస్యాస్పదమని అన్నారు. కుక్కర్ ఆశపడే ఆడది, లిక్కర్ కి మగాడు ఆశ పడితే నిక్కరు కూడా మిగల్చరని అన్నారు.గాజు గ్లాసుకి గుర్తుకు ఓటువేసి లోకం మాధవికి అఖండ విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెలిమర్ల టిడిపి ఇన్చార్ కర్రోతు బంగార్రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, రావాడ టీడీపీ నాయకుడు శ్రీను, కాకర్లపూడి శ్రీనివాసరాజు, వరుపుల సుధాకర్, చెల్లుబాయిన నర్సింగరావు, మట్టా అయ్యప్పరెడ్డి. కర్రోతు శ్రీనివాసరావు, దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపాడలో ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

పాల్గొన్న తెదేపా మండల నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రం వేపాడలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.ముందుగా చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకొని పండగ వాతావరణంలో పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ

ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ,తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి,తెలుగుదేశం పార్టీ నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.